RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


8లో..
సుప్రీంలో రాహుల్ గాంధీకి
## ఊరట
భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు
ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం


8లో..
## చలాన్లపై రాయితీ వార్తల ప్రచారం
అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :69 | శుక్రవారం 05 డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in


2లో..
## సైబర్ నేరగాళ్ల షాక్
పోలీస్ కమిషనరేట్
వెబ్‌సైట్లు హ్యాక్


2లో..
## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం
మరింతగా రూపాయి పతనం
రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక




# అభివృద్ధి, సంక్షేమం
# రెండు కళ్లు

రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం.
2లో..

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి




8లో..
రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని
## శాసించనున్న ఎఐ
- గుర్తింపు కోసం నేను పనిచేయను..
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు



8లో..
## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి
వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

8లో..
- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- ఇరువురు నేతలు కలిసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు


2లో..
## నాణానికి రెండో వైపు చూడాలి
- చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి
- వ్యవసాయాన్ని దండగలా మార్చారు
- మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి
- మా హయాంలో రైతులకు ఉచిత బీమా అమలు
- అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పడో మాట..ఇప్పుడో మాట
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం
పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ



హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ
# భూ కుంభకోసం

- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

2లో..

ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు.




## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అవినీతిపై స్పందించాలి



**విశాఖపట్టణం: ,మనసాక్షి:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ఉక్కు శాఖ మంత్రి స్పందించాలని, ఈ అవినీతి వ్యవహారంపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో చర్చించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సిగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ కు నాసిరకం ముడి సరుకు సరఫరా చేశారని, ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో స్టీల్ ఎ÷–లాంట్ సిఎండి గా వ్యవహరిస్తున్న అధికారి పాత్ర ఉందని ఆరోపించారు. స్టీల్ ఎలాంట్ కు

నాసిరకం బొగ్గు సరఫరా చేశారని, ఇందువల్ల కర్మాగారానికి నష్టాలు వస్తున్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్టీల్ కర్మాగారాలకు సొంత గనులు ఉన్నాయన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మిడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది

అమరావతి: అబద్దాలకు అంబాసిడర్‌గా వైఎస్ జగన్ వ్యవహరిస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపణలు గుప్పించారు.. రైతులను ఎవరు ఆదుకున్నారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే కదా సమస్యలు తెలిసేదని అన్నారు. గెస్ట్‌లాగా వచ్చి విమర్శలు చేయడం కాదని జగన్‌కు చురకలు అంటించారు. వైఎస్ జగన్ చేస్తున్న నీచ ఆరోపణల గురించి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగాహన ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేవలం 18 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అబద్దాలను బట్టబయలు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్ మాట్లాడే అర్హతే లేదని మంత్రి తేల్చిచెప్పారు. గత ప్రభుత్వంలో 1,674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా వదిలిపెట్టగా, కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించిందని పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యల కుటుంబాలకు గత ప్రభుత్వం ఇవ్వని పరిహారాలను కూడా కూటమి ప్రభుత్వం తక్షణమే అందజేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మద్దతు ధరల కోసం రైతుల సంక్షేమార్థం 16 నెలల్లోనే 800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన వివరించారు. వాస్తవాలపై బహిరంగ చర్చకు వైఎస్ జగన్ సిద్ధమైతే తాను ఎప్పుడైనా సిద్ధమేనని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.. కానీ జగన్ ఇలాంటి చర్చలకు రాడని, కేవలం రాయి వెళ్లడం అలవాటు చేసుకున్నాడని మండిపడ్డారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

విశాఖపట్టణం:మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

విజయనగరం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం



హైదరాబాద్: హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

# నాణానికి రెండో వైపు చూడాలి

అమరావతి:నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్ఐఎన్ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్‘ అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ-క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎం-
"వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.

# సైబర్ నేరగాళ్ల షాక్



హైదరాబాద్:తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ్ర÷ర్వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం



ముంబై: భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది. తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయి 90.43కి చేరింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ఠ స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు.అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది.క్రితం సెషన్‌లో రూపాయి విలువ 90.15 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్షీణత మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండ టంతో, డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. మరోవైపు, నేటి ట్రేడింగ్‌లో స్టాక్‌మార్కెట్ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సూచీలు స్తబ్దుగా కదలాడుతున్నాయి. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ స్వల్పంగా 33 పాయింట్ల లాభంతో 85,140 వద్ద, నిఫ్టీ 6 పాయింట్ల లాభంతో 25,992 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి.

# మధ్యాహ్నం నుంచే మందు పార్టీలు

**తుంగతుర్తి , మన సాక్షి , డిసెంబర్ 4.**



తుంగతుర్తి నియోజకవర్గంలోనే కాక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొదటివిడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహ రణ ఘట్టం ముగియడంతో అభ్యర్థుల లెక్కతేలడం తోపాటు గుర్తులు సైతం వచ్చేశాయి. దీంతో బరిలో నిలిచిన అభ్యర్థుల ఖర్చు.. ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క అన్నట్లుగా మారింది. నామి నేషన్ల ముందు నుంచి నామమాత్రంగా తమ మద్దతుదారులకు ఇస్తున్న మందు, విందు పార్టీలు ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉదయం టిఫిన్లు మొదలు మధ్యాహ్నం నుంచే మందు పార్టీలు షురూ అవుతున్నాయి. ఆపై చికెన్, మటన్ భోజనాలు పెట్టాల్సి వస్తోంది. ఇక రాత్రికి బీరు, బిర్యానీలతో ఇటు కార్యకర్తలను, అటు ఓటర్లను మచ్చిక చేసుకోవాల్సిన పరిస్థితి. అర్ధరాత్రి వరకు మందు పార్టీలు సాగుతున్నాయి. ఈ దెబ్బకు ఖర్చు భారీగా పెరగ డంతో 'ఈ వారం గడిచేదెట్లా?' అని అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

**కాదంటే.. ఓటేస్తారో.. లేదో?..**

తమకు హై బ్రాండు మందు, బీరే కావాలంటూ పలువురు ఓటర్లు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. నిన్నటిదాకా ఆర్డినరీ బ్రాండ్ తాగినవాళ్లు సైతం తగ్గేదేలే అంటూ సర్పంచ్, వార్డు క్యాండిడేట్లకు పగలే చుక్కలు చూపిస్తున్నారు. అభ్యర్థులు సైతం దిక్కులేక కాదంటే మనకు ఓటేస్తాడో.. లేదో..? అనే భయంతో అడిగినవన్నీ తెచ్చిస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు ఏకంగా గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులను ఈ వారం, పది రోజులపాటు గుత్తాగా పట్టేస్తున్నారు. ఇదే అదనుగా మందుబాబులు.. సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఖాతాల్లో రాసుకోండంటూ ఎంచక్కా మందు, విందుతో ఎంజాయ్ చేస్తున్నారు. కొందరు క్యాండిడేట్లు చేతిలో డబ్బుల్లేక అప్పులు తెచ్చి మరీ ఎన్నికల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది.

# ప్రారంభమైన పల్లె పోరు ప్రచారం.



**వెల్దండ డిసెంబర్ 4 మన సాక్షి:**

గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. దీంతో వారంతా మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారాన్ని ప్రారంభించారు. తమకు కేటాయించిన గుర్తులతో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వెల్దండ గ్రామపంచాయతీలో అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్, బీజేపి ఉమ్మడి అభ్యర్థి కానుగుల కన్యాకుమారి లు తమ గుర్తులకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పోతేపల్లిలోఅభ్యర్థి కొండల్ యాదవ్, బొల్లంపల్లిలో– సత్తూరి ప్రసాద్ గౌడ్, రాజేష్ రెడ్డి, బైరాపూర్ లో – మంజుల, శ్రీనివాస్ , కుప్పగండ్ల, అజిలాపూర్ లలో కాంగ్రెస్ అభ్యర్థులు కరుణాకర్ అనూష ,రమేష్ ,మల్లేష్, తమ ఎన్నికల గుర్తులతో ప్రచారం నిర్వహించారు.

# పారిశుద్ధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలి

**గోదావరిఖని డిసెంబర్ 4 మన సాక్షి**




వార్డు అధికారులు డివిజన్ లో పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై మరింత సమర్ధవం తంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు శీతాకాలం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య సేవల పని వేళలను సవరించినట్లు తెలిపారు . ఉదయం 6. 00 గం . నుండి 11.00 గం వరకు మొదటి షిఫ్టు , మ. 2.00 గంటల నుండి 5.00 గంటల వరకు రెండవ షిఫ్టులో పారిశుద్ధ్య సిబ్బంది సేవలందిస్తారని అన్నారు . అలాగే ఆస్తి పన్ను తో పాటుగా నల్లా బిల్లులు కూడా వార్డు అధికారులు ఇక నుండి ఆన్ లైన్ లోనే వసూలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ పనుల నాణ్యత , భవన నిర్మాణ అనుమతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. పన్ను మధింపు కాని , పన్ను అసంబద్ధంగా వేసిన కట్టడాలు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అపరిశుభ్ర ఆవరణలో అనారోగ్యకరమైన నాణ్యత లేని ఆహార పదార్థాలను తయారు చేస్తున్న హోటళ్లు , రెస్టారెంట్లు , నిషేధిత ప్లాస్టిక్ విక్రేతల నుండి మెటీరియల్ స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానా వసూలు చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో సరైన పారిశుద్ధ్య నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెప్మా ఎస్ ఎల్ ఎఫ్ సమావేశాల్లో కూడా పాల్గొని మున్సిపల్ సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మాహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీ హరి , ఆర్ ఓ ఆంజనేయులు ,
సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ రావు , ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తనయుడు పై కేసు

**దమ్మపేట, డిసెంబర్ 04, మన సాక్షి**

బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తనయుడు మెచ్చా రఘు ఇటీవల కాలంలో రఘు అతని స్నేహితులు విందు నిమిత్తం సత్తుపల్లి ప్రాంతంలో వన్యప్రాణుల పార్క్ లో ఐదు వన్యప్రాణులు దుప్పులను వెంటాడి వేటాడి తుపాకులతో కాల్చి వాటిని హతమార్చి భోజనాల్లో విందుగా ఏర్పాటు చేశాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ ఉన్నతాధికారులు కేసు నమోదు చేయడం జరిగింది. A2 గా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తనయుడు మెచ్చా రఘు పేరు ఎఫ్ఐఆర్ లో ఉందని ఫారెస్ట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు తెలియజేశారు.



FORM - A
107/OR/2025-26
ORIGINAL

(See Rule 3 (1) of Andhra Pradesh Forest Offences (Compounding and Prosecution) Rules 1969)

Sattupally Division
Sattupally Range
Book No. 13/20-21
Report No. 20

PRELIMINARY OFFENCE REPORT

1. Name, Parentage and Address of the accused person (s).
2. Nature of Offence
3. Place where Offence occured and place of Seizure
4. Date and time of detection of offence 29-11-2025 - 5.00 PM.
5. Name and address of complinant / detector
6. Description and value of forest produce involved in Forest Offence with measurements and Quantity.
7. Description of Vehicles, tools etc. used in committing of Forest Offence
8. Name and address of Witnesses.

Date 01-12-2025

Signature
Designation

Note :- The original to be sent to next immediate superior Officer within 24 hours, and duplicate is to be sent to Divisional Forest Officer, triplicate will be retained in the book.

(On the Reverse side of P.O.R. details of produce and property seized should be given Length, Girth, Cubical contents, species etc. and quantity in respect of other produce)

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ధర్మారం డిసెంబర్ 4, మన సాక్షి,**

ధర్మారం మండలం లోనీ మల్లాపూర్ శివారు లో 03 న సొదం కాంతయ్య, పత్తిపాక గ్రామస్తుడు అతని యొక్క ట్రాక్టర్ ను మల్లాపూర్ గ్రామా శివారులో సబ్ స్టేషన్ దగ్గర రోడ్డు పైన ఎలాంటి సూచికలు లేకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా పెట్టినాడు, ఇలా పెట్టడం వలన ఎవరైనా వెనుక నుండి గుద్దుకోవడం వలన చనిపోయే ప్రమాదం ఉంది అని తెలిసికూడా పెట్టినాడు. అదే రోజు సాయంత్రం నాయకంపల్లి గ్రామస్తుడు అయినా నవనందుల రాజేష్ , (34) పల్సర్ బైక్ పై అతనికి వరుసకు అన్న అయిన అరవేంది కిష్టయ్య అను ఇద్దరు కలసి వస్తుండగా సొధం కాంతయ్య రోడ్డు పైన పెట్టిన ట్రాక్టర్ యొక్క ట్రైలర్ కి వెనుక నుండి గుద్దుకోవడం వలన నవనందుల రాజేష్ అక్కడికక్కడే చనిపోయినాడు. కిష్టయ్య తలకి గాయాలు అవడం వల్ల అతడిని ఆసుపత్రికి తరలించారని రాజేష్ తమ్ముడు అయిన వెంకటేష్ యొక్క దరఖాస్తు మేరకు సొధం కాంతయ్య పై కేసు నమోదు చేసినట్టు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు,

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**గోదావరిఖని, డిసెంబర్ 4 మన సాక్షి**

హమాలీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కరీంనగర్ జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నగర ఏఐటిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారంస్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగిన కూరగాయల మార్కెట్ హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు కూలీ రేట్లు పెంచలేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా హమాలీ కార్మికులకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని వినతి పత్రాలు ఇచ్చి నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ విషయంపై కరీంనగర్ లోని జిల్లా లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడం వల్ల రెండు సార్లు జరిగిన సమావేశంలో చర్చలు జరిపినా ఎలాంటి నిర్ణయం తీసుకోనందున తిరిగి డిసెంబర్ 11 న కరీంనగర్ లో లేబర్ అధికారి వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకుల మధ్య చర్చలు జరుగనున్నాయని పేర్కొన్నారు. చర్చలకు వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచి న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీమియ, బండారి రవి, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ లక్కీడీప్‌లో జోగిపేట వాసులకు లక్కు

## వైకుంఠ ఏకాదశి వేళ దర్శనానికి మోక్షం


**అందోలు, డిసెంబర్ 4, మనసాక్షి:**



పరమ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి (ముక్కోటి)నాడు తిరుమల శ్రీవారిని దర్శించే అవకాశం దక్కడం పట్ల భక్తులు సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. జోగిపేటకు చెందిన ఒక ఉపాధ్యాయుడు ఎ.మాణయ్య టీటీడీ నిర్వహించిన లక్కీడీప్‌లో పాల్గొనడంతో అదృష్టవశాత్తు లక్కీడీప్‌లో ఎంపిక కావడంతో తన పూర్వజన్మ సుకృతంగా ఫేస్‌బుక్కులలో తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. డిసెంబర్ 31 రాత్రి 8 గం.లకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి లక్కీడీప్‌లో ఎంపికయ్యారు. జోగిపేటకు చెందిన ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, బృందావన్ కాలనీలో నివాసం ఉండే సయ్య సాయిలు ఎంపికయ్యారు. ఈ విషయం గురువారం స్థానికంగా చర్చనీయాంశమైంది. తిరుపతి వెంకన్న తన సన్నిధికి పిలుచుకుంటున్న అపురూప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నిసార్లు లక్కీడిప్ వేసినా ఎంపిక కాని స్థితిలో ఈసారి వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం నాడు తిరుమల ప్రాంగణంలో సతీసమేతంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించే మహద్భాగ్యం కలిగిందని వారు వాఖ్యానిస్తున్నారు. డిసెంబర్ 30,31, జనవరి 1 తేదీలలో తిరుమల క్షేత్రంలో 3 రోజుల వైకుంఠ ద్వార దర్శనానికి 24 లక్షల మంది నమోదు చేసుకుంటే .. లక్షా 76 వేల టోకెన్లను ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయించగా దాంట్లో ఎంపిక కావడం సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహమేనని నమ్ముతున్నారు.

# కంగ్టిలో రెండోరోజు నామినేషన్లు

**కంగ్టి, డిసెంబర్ 04, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలకు గాను 9 క్లస్టర్లలో నామినేషన్ల పర్వం కొనసాగింది. గురువారం ఈ సందర్భంగా మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపిడిఓ సతయ్య మాట్లా డుతూ .. మండలంలో సర్పంచ్ అభ్యర్థులుగా 55 మంది నామినేషన్లు, 93 వార్డు సభ్యుల నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. క్లస్టర్లు కంగ్టిలో 2 , తుర్కవాడగమ్ లో 7, భీమ్రాలో 8 , తడ్కల్ లో 8,,బోర్గిలో 4, ఎంకెమూరిలో 5, జంమ్గి కే లో 12, పీఎం దామరగిద్దలో
5, గాజులపాడ్ లో 4, తోమిది క్లస్టర్లలో 55 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం

# సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**




దేశంలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద 100 జిల్లాలు ఎంపిక కాగా ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం డిల్లీ నుంచికేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేస్ చతుర్వేది వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో ఆయన మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలో నిర్దేశించిన సూచికల ప్రకారం అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ఈ నెల 6 వ తేదీ వరకు పంపించాలని సూచించారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేయబడిన జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ, పంటల తీవ్రత పెరుగుదల,స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ విలువ జోడింపును పెంచడం,నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేసే అంశాలకు సంబంధించి ఆయా జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పంటల మార్పిడి కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్క జొన్న పంటల
సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, వీటితో పాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షల తో ఎక్వా పార్క్ ఏర్పాటు కు ప్రణాళిక ను తయారు చేసినట్లు వివరించారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధి కి కూడా తగిన ప్రణాళిక ను సిద్ధం చేసి పథకంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆయా సూచికల ప్రకారం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు ఏ జీ ఎం షణ్ముఖ చారి, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోనె సంచుల్లో ధాన్యం నిల్వ చేయాలి

**చివ్వేంల డిసెంబర్ 4 మన సాక్షి:**

మండల కేంద్రంలో రైతులకు గోనెసంచుల్లో ధాన్యం నిల్వ ఉంచడం వలన జరిగే ప్రయోజనాల గురించి ఆంధ్రప్రదేశ్లోని మదర్ తెరిసా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ చదువుతున్న విద్యార్థులు గురువారం రైతులకు పలు సూచనలు చేసినారు. ప్రయోజనాలపై గ్రామంలో కెవికె గడ్డిపల్లి ట్రైనింగ్ ప్రోగ్రామ్ భాగంగా వ్యవసాయ విద్యార్థులు గాలి చొరబడని సంచులు (హెర్మాటిక్ బ్యాగ్స్) గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులకు ఈ సంచులు గూర్చి పూర్తిగా అవగాహన కల్పించినారు. గోనె సంచుల సంచులు యొక్క ఉపయోగాలు వచ్చేసి గాలిని ,
తేమని చొరబడనివ్వకుండా ఆపుతుంది ఇంకా మరియు చీడ పురుగులు పట్టకుండా కూడా కాపాడుతుంది , అలాగే ఈ సంచుల్లో వేసిన పప్పులు, విత్తనాలు, ధాన్యాలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు యొక్క నాణ్యతను ఎక్కువ కాలం నిల్వ ఉంచుతుంది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా వీరయ్య పోటీ

**అర్వపల్లి డిసెంబర్ 4 మన సాక్షి**



ప్రజలకు సేవ చేసేందుకే సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు వజ్జా వీరయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు, తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న దృడనిచ్చేయంతో, గ్రామ యువకులను, గ్రామం పెద్దమనుషులు, మేధావుల, సలహాతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, దొరపెల్లి వెంకన్న, కంచర్ల పాండురంగ చారి, శ్రీనివాస్, వినయ్ యాదవ్, సాయి యాదవ్, పాల్గొన్నారు

# అభ్యర్థులకు అవగాహన

**తుంగతుర్తి మన సాక్షి డిసెంబర్ 4.**



తుంగతుర్తి మండల పరిధిలోని సిరి ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే వ్యక్తులతో ప్రభుత్వ అధికారు లైన తహసిల్దార్ దయానందం ఎంపీడీవో శేష్ కుమార్ సీఐ నరసింహారావు అధ్యక్షతన రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ప్రశాంతమైన వాతావరణంలో చట్ట ప్రకారం నడుచుకున్నట్లయితే శాంతిభద్రతలు మీకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి ప్రసన్నకుమార్ అభ్యర్థుల తో పలు రాజకీయ నాయకులతో మండలంలోని 24 గ్రామాల ప్రజాప్రతినిధులుగా నిలబడుతున్న నాయకులతో మీరు ఎలక్షన్లో నిలబడుతున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు సహకరిస్తూ మీ ప్రచారాలు మీరు చేసుకోవచ్చు కానీ ఎలాంటి కొట్లాటలు వాట్సాప్ లలో రోషం వచ్చే పలు పార్టీల నాయకులను తిట్టడం దూషించడం అలాంటి వార్తలను పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లకు మీ వాట్సాప్ లో ఎలాంటి అవాంఛనీయ వార్తలు వచ్చినట్లయితే వాట్సాప్ అడ్మిన్ లపై చర్యలు తప్పవని హెచ్చరించారు ఏమైనా పత్రికలలో వచ్చిన వార్తలు ప్రశాంత వాతావరణంలో ప్రజలతో మమేకమై కాన్వాసింగ్ చేసుకుంటూ మీ గుర్తులను చూపిస్తూ మీ మండలంలోని తాసిల్దార్ పర్మిషన్తో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటూ డోర్ పోస్టులను మైకులను పర్మిషన్ అడిగి పెట్టుకోవాలి లేనియెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఇక సర్పంచులు వార్డు సభ్యులు మీరు నిలబడ్డ నాటి నుండి ప్రభుత్వానికి లెక్కలు తెలియపరచాలి లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు అన్నారు . ఎలాంటి తగాదాలు ఘర్షణలు ఏర్పడ్డ సన్నివేశాలు ఉంటే మాకు ఫోన్ చేసి పోలీస్ బందోబస్తుతో ప్రతి పౌరునికి రాజకీయ నాయకులకు రక్షణ కల్పిస్తామన్నారు ఈ ఎలక్షన్లలో డబ్బు ప్రభావం మందు ప్రభావం ఉండవద్దని ముందు జాగ్రత్త చర్యగా ఈ సమావేశాన్ని మీ సమక్షంలో సర్పంచులు వార్డు సభ్యులు సంఘంలో గౌరవం ఉన్న వ్యక్తులుగా నిలబడాలని మాకు సహకరించాలని వారిని కోరినారు. ఎలక్షన్లు అయిపోయే వరకు కూడా మండలంలో ప్రతి గ్రామంలో 144 సెక్షన్ విధించడం 9వ తారీఖు నాడు నుండి ప్రారంభం చేస్తామన్నారు 11వ తారీఖు నాడు ఎన్నికలు జరుగుతున్నాయి ముందు జాగ్రత్తగా రెండు రోజుల ముందు వైన్సులు ప్రచారాలు బందు ఎలాంటి పర్మిషన్ లేకుండా మీరు మీటింగ్లు ర్యాలీలు సభలు సమావేశాలు పెట్టరాదు అని రాజకీయ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ అధికారి. తో పాటు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు ముఖ్య పార్టీల
నాయకులు తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

## జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**




పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జనరల్ అబ్జర్వరు సీతా లక్ష్మీ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ స్థానాలకు సంబంధించి ఫలితాల ను నిబంధనల ప్రకారం ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని పేర్కొన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు
జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీపీ ఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,డి . పి.ఆర్.ఓ.రషీద్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై కొరడా.. 19 కేసులు నమోదు

**తుంగతుర్తి మన సాక్షి డిసెంబర్ 4.**

తుంగతుర్తి మండలం లోని ఎక్సైజ్ కార్యాలయం నుండి ఆప్కారి సిఐ రజిత పత్రికా ప్రకటనలో ఆమె తెలియపరుస్తూ తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలలో గత నాలుగైదు రోజుల నుండి ఆరు మండలాల్లో గల గ్రామాలలో ఇప్పటివరకు 19 కేసులు నమోదు చేయడం జరిగింది అట్టి కేసులలో 17 లీటర్ల నాటు సారాయి 27.45 లీటర్ల మద్యం 64.35 లీటర్ల బీరు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని 10.80 లీటర్ల పానకం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇట్టి స్వాధీన పరుచుకున్న సరుకు విలువ సుమారు 78, 300 వరకు ఉంటుందని వారు తెలిపారు కావున ఎట్టి పరిస్థితులలో నాటు సారాయి కానీ పరిమితికి మించి మద్యం కానీ కలిగి ఉండటం మీ వెహికల్ పై రవాణా చేయడం గాని నేరం కావున అట్టి వ్యక్తులపై కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు అక్రమంగా రవాణా చేయు వాహనాలను సీల్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆప్కారి ఎస్సై వారి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా శిరీష నామినేషన్



**ఆమనగల్లు డిసెంబర్ 04 మనసాక్షి:**

మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట శిరీష అనిల్ కుమార్ నల్లచెరువు గ్రామ సర్పంచ్ జేఏసీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామా ప్రజలందరు నాకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గ్రామ ప్రజల ఆశిష్షు లతో పోటీ చేస్తున్నానని తెలుపుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసి చుపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**దామరచర్ల డిసెంబర్ 4 మన సాక్షి**

శుక్రవారం నాడు 33/11కే వి దామరచర్ల సబ్ స్టేషన్ లో కొత్త పీటీఆర్ లోడ్ బ్యాలెన్సింగ్ లో భాగంగా లైన్ షిఫ్టింగ్ వర్క్ జరుగుతున్నందున దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలోని బోతేలపాలెం మరియు వాచ్య తండా జీ పీ ఫీడర్ల ప్రాంతాలకు ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 3:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున గృహ , వాణిజ్య మరియు పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని అబ్దుల్లాహ్ హబీబ్ ఏఈ, విద్యుత్ శాఖ,దామరచర్ల పత్రికా ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నిరసన

**నడిగూడెం డిసెంబర్ 04,మన సాక్షి:**



స్థానిక నడిగూడెం మండలం కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ హాజరై మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ ను ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని నాలుగు రోజుల పాటు క్రూరంగా హింసించి అతని చావుకు కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి గారి, మీద మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాపలింగం గారి మీద హత్య కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తక్షణమే నమోదు చేసి విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 10,వ తేదీన ఛలో కోదాడకు MRPS పిలుపునిస్తుంది. ఆ రోజు కోదాడ పట్టణంలో వేలాది మందితో ప్రదర్శన చేపట్టి కర్ల రాజేష్ సంతాప సభను జరపబోతున్నాం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీడిత ప్రజల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారు . అని తెలిపారు ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ మాదిగ, నడిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు దున్న వంశీ,గంటేపంగు నమ్రుత్, శ్రీరంగాపురం గ్రామ కమిటీ సభ్యులు లంజపల్లి రాము, సైదులు, శ్రీను, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ బరిలో తగ్గేదేలే

**తుంగతుర్తి మన సాక్షి డిసెంబర్ 4.**

తుంగతుర్తి మండలం లోని 24 గ్రామపంచాయతీలలో ఒక తూర్పు గూడెం గ్రామపంచాయతీ కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాసరి ఎల్లమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 23 గ్రామపంచాయతీలలో 78 మంది సర్పంచు అభ్యర్థులు పోటీలో నిలిచారు, గ్రామాల వారిగా అన్నారం లో (5) బండ రామారం (3) బాపని బావి తండా (3) దేవుని గుట్ట తండా (3) గానుగు బండ (2) గొట్టిపర్తి (3) గుడి తండా(3) కరివిరాల (3) కాశి తండా (2) కేశవపురం (4) కొత్తగూడెం (3) మానాపురం (3) మంచి తండ (2) రామన్నగూడెం తండా (7) రావులపల్లి (5) రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా (4) సంగం (2) సింగారం తండా (3) సూర్య తండ (3) తుంగతుర్తి (4) వెలుగుపల్లి
(4) వెంపటి (5) ఈనెకుంట తండా(2) చొప్పున మొత్తం 78 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు వీరికి గుర్తులు కూడా కేటాయించినట్లు తెలిపారు సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాల్లో నిలిచారు వీరికి గుర్తులు కూడా కేటాయించినట్లు తెలిపారు.

# కేతేపల్లిలో పోలీస్ ల ఫ్లాగ్ మార్చ్

**కేతేపల్లి డిసెంబర్ 04 మనసాక్షి.**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపద్యంలో కేతేపల్లి మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలిగౌరారం సిఐ. కొండల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణం నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి ఎస్ఐ సతీష్, తిప్పర్తి ఎస్ఐ శంకర్, కేతేపల్లి ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘంటసాల 103వ జయంతి వేడుకలు.
## ఆదర్శ గాయకుడు ఘంటసాల.



**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**

నేటి గాయకులకు ఆదర్శ నీయం ఘంటసాల అని తన గాన అమృత వాఖ్యలతో సామాన్య ప్రజలకు సైతం అర్ధమయ్యే విదంగా ఆలపించిన మహోన్నత గంధర్వ గాయకుడు ఘంటసాల అని గాయకులు సంగ నర్సింహులు, బాలాజీ గౌడ్ లు పేర్కొన్నారు. గురువారం బాలకేంద్రంలో ఘంటసాల 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఘంటసాలను స్మరిస్తూ గీతాలు ఆలపించి చిన్నారులకు పండ్లు మిఠాయిలు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, జ్ఞానామృత పాల్గొన్నారు.

# నగదు రూ 50 వేలకు మించితే సీజ్



**వెల్దండ డిసెంబర్ 4 మన సాక్షి:**

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రూ.50 తీసుకెళ్తే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై జిల్లా సరిహద్దులో కొట్ర తండా ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా రూ. 50 వేలకు నుంచి మద్యం తరలించడం ఓటర్లను ప్రలోభ పెట్టడం చీరలు వంటి వాటిని ఎట్టి పరిస్థితిలో అక్రమంగా తరలించరాదన్నారు. ఆయన వెంట రహదారులు, భవన నిర్మాణ శాఖ డిఈఈ వెంకటస్వామి, సిబ్బంది శ్యాంసుందర్ , తిరుమల్ రావు, అంజి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మితే రెండు లక్షలు జరిమానా



**పెన్ పహాడ్ డిసెంబర్ 4 మన సాక్షి.**

మండలంలోని 29 గ్రామపంచాయతీలు. అవాస గ్రామాలలో మద్యం బెల్ట్ షాప్ యాజమానులను గురువారం యస్ ఐ కస్తాల గోపికృష్ణ. పోలీస్ స్టేషన్ కు పిలిపించి తాసిల్దార్ ధరావత్ లాల్ నాయక్ వద్ద బైండ వర్ చేయించారు. వీరిని బైండవర్ చేసిన తర్వాత బెల్ట్ షాపు నిర్వహణలో మద్యం అమ్మినట్లయితే వారిపై కేసు నమోదు చేసి. రెండు లక్షల రూపాయలు జరిమానా విధించవచ్చునని ఎస్సై గోపి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో.పిసి రవీందర్ రెడ్డి. బెల్ట్ షాపు యజమానులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలో ఎన్ని నెరవేర్చారు

## బీజేపీ రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి 04 డిసెంబర్ మన సాక్షి**



ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం విజయోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించడం సరికాదని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలలో ఎన్ని అమలు చేశారో ప్రజలకు వివరించే ధైర్యం లేదని ఆయన విమర్శించారు.మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో జిల్లా, డివిజన్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిందని, రైతులు, బీసీలు, యువత, మహిళలు, విద్యార్థులు అందరూ నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అన్న పేరు చెప్పి వెన్నుపోటు పొడిచిందని, యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం వంటి హామీలను అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అధికారాన్ని, పోలీసులను దుర్వినియోగం చేసి రిగ్గింగ్ ద్వారా గెలిచామని చేసుకుంటున్న సంబరాలు ప్రజల కళ్లలో పొగలు కమ్మేలా చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఎలా గద్దె దించినారో, కాంగ్రెస్‌ను కూడా ఎన్నికలు వచ్చినప్పుడు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు'అని అన్నారు.రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా వంచక పాలనపై ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, గోపాల్ రావు, డివిజన్ అధ్యక్షులు అరవింద్, శివాసింగ్, వేణుగోపాల్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏదోలాపూర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్



**శివంపేట డిసెంబర్ 4 మన సాక్షి**

స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా శివంపేట మండలంలోని బి ఆర్ ఎస్ సర్పంచ్ పదవికి అభ్యర్థి కల్లూరి హనుమంతరావు మండల కేంద్రమైన శివంపేట ఎంపీపీ కార్యాలయంలో నామినేషన్లు వేశారు. గ్రామ అభివృద్ధికి మరోసారి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా కల్లూరు హనుమంతరావు చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ హరికృష్ణ నాయకులు డాక్టర్ దంత వైద్యులు సంతోష్ కుమార్. సర్పంచ్ మాజీ కల్లూరి కీర్తన హనుమంతరావు. నాయకులు అభిమానులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రచారం ప్రారంభించిన సర్పంచ్ అభ్యర్థులు

**అర్వపల్లి డిసెంబర్ 4 మన సాక్షి**



సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు గురువారం నుండి ప్రచారం ప్రారంభించారు. అర్వపల్లి మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గాను 64 మంది సర్పంచి అభ్యర్థులు పోటీలో నిలిచారు. సమయం తక్కువగా ఉండటంతో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులకు పోటీ చేసిన అభ్యర్థులు ఓట్ల వేటలో మునిగిపోయారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిల్లంచర్ల విద్యాసాగర్ ప్రముఖ వ్యాపారవేత్తగా ప్రజలకు సుపరిచితుడు. వారి తాతల కాలం నుండి ఇప్పటివరకు ప్రజలకు తలలో నాలుకగా ఉంటున్నారు.
రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే, పార్లమెంటు సభ్యుల సహకారంతో ప్రజాసేవ చేసేందుకు పోటీ చేస్తున్నట్లు తెలిపారు.
పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని వ్యాపారవేత్తగా ఉంటూ ఇప్పుడు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నట్టు తెలిపారు. రెండు జాతీయ రహదారులు మండల కేంద్రంలో నుండి వెలుతుండడంతో వ్యాపార పరంగా మండల కేంద్రం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది.365 A మరియు 355 B , మరో మారు విస్తరిస్తార అన్న, ప్రచారం జరుగుతుంది,
ఈ సమయంలో అన్ని విధాలుగా ప్రజలను ఆదుకునే నాయకుడి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అధికార పార్టీ అండతో పేద ప్రజలకు సంక్షేమ పథకాల తో పాటు, గ్రామ అభివృద్ధికి పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చెల్లంచర్ల విద్యాసాగర్ హామీ ఇస్తున్నారు. ప్రచారానికి ఆరు రోజులు మాత్రమే సమయం ఉండడంతో హైదరాబాద్ లో ఉన్న ఓటర్ల వేటలో అభ్యర్థులు ఉంటున్నారు, వ్యవసాయ పనులతో ఉండటంతో ప్రజలు ప్రచారానికి ఆశించిన స్థాయిలో రావటం లేదు.

# హెల్ప్ డెస్క్ సందర్శించిన ఆర్డీఓ



**శివంపేట డిసెంబర్ 4 మన సాక్షి.**

మండల కేంద్రమైన శివంపేటలో మూడో విడతలో భాగంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను మరియు హెల్ప్ డెక్స్ ను నర్సాపూర్ ఆర్డీవో మైపారెడ్డి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ఏ విధంగా జరుగుతున్నాయి రోజు ఎన్ని నా మిషన్లో వస్తున్నాయని తాసిల్దార్ కమలాదిరిని అడిగి తెలుసుకున్నారు నామినేషన్లు సక్రమంగా ఉండేటట్లు సరిగా చూడాలని ఆయన వెంట తాసిల్దార్ కమలాద్రి ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. ఎంపీ ఓ తిరుపతిరెడ్డి ఎస్సై మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు



**చింతపల్లి. డిసెంబర్ 4 మన సాక్షి.**

చింతపల్లి మండలంలో జగనన్న స్థానిక సంస్థల లో ఎన్నికల కొడుకు చట్ట విరుద్ధంగా ఎవరైనా గ్రామాలలో వ్యవహరించినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు. చింతపల్లి మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామమైన గడియ గౌరారం గ్రామంలో గురువారం రాత్రి గ్రామ ప్రజలతో ఎస్ఐ రామ్మూర్తి సమావేశమై,ఎన్నికల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వాట్సాప్ లో, ఇంస్టాగ్రామ్ లలో వ్యక్తిగత దూషణలుకానీ, మెసేజ్ లు కానీ ఎన్నికల పోటీలలో పాల్గొంటున్న అభ్యర్థులపై పంపించినట్లయితే కఠిన చర్యలు తప్పవు హెచ్చరించారు. ఎలక్షన్ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ను ధిక్కరిస్తే కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సవ్యంగా జరిగేలాచూసుకోవాలన్నారు.

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా.

**వెల్దండ డిసెంబర్ 4 మన సాక్షి:**



మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు ఎవరైనా సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. సోషల్ మీడియా గ్రూపులలో ఇతర పార్టీల నేతలను వారి మనోభావాలను దెబ్బతీసి కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. ఇట్టి నిబంధనను అతిక్రమించి ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

# అభ్యర్థులకు అవగాహన సదస్సు

**అర్వపల్లి డిసెంబర్ 4 మన సాక్షి**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యులు, పాటించవలసిన నియమ నిబంధనలను, అభ్యర్థులకు అవగాహన కల్పించినట్లు మండల తాసిల్దార్ బాషపాక శ్రీకాంత్ తెలిపారు.
గురువారం మండల కేంద్రంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న సర్పంచ్ వార్డు నెంబర్లకు అవగాహన కల్పించారు. ప్రచారంలో, పోలింగ్ బూతుల వద్ద, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అభ్యర్థులకు తెలిపారు.ఎలాంటి వివాదాస్పందమైన వ్యాఖ్యలు చేయవద్దని, ప్రభుత్వ కార్యాలయాల ముందుగానే బడి ,గుడి, పాఠశాలలో ప్రచారం చేయకూడదని అన్నారు,
అవతలి వ్యక్తులపై ఎలాంటి వివాదస్పదమైన వ్యాఖ్యలు చేయొద్దని అన్నారు. రెవిన్యూ, మండల అభివృద్ధి, పోలీస్ శాఖ, ఆధ్వర్యంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని పుకార్లను నమోదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, అర్వపల్లి ఎస్సై ఈట సైదులు, మండల అభివృద్ధి అధికారి పల్లపు ఝాన్సీ, ఎంపీ ఓ తిరునగరు గోపి, అన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# మాల్ సర్పంచ్ అభ్యర్థిగా బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నామినేషన్..

**చింతపల్లి. డిసెంబర్ 4 మన సాక్షి..**



రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ తరపున బీసీ సామాజిక వర్గానికి చెందిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్ గ్రామ ప్రజలకు కిషన్ పల్లి గ్రామ ప్రజలకు తాను వెళ్ళినప్పుడు అండగా ఉంటూ మీలో ఒకరిగా పెద్దలకు తమ్ముడుగా చిన్న లకు అన్నగా, మిత్రునిగా ప్రజా సమస్యలే లక్ష్యంగా తాను అందరు సహకారంతో ముందుకు వెళ్లేందుకు తన నామినేషన్ మనసారా అభినందిస్తూ మీలో ఒకడిగా, ఓ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ మీ ఆశీర్వాదాలు నాకు అందించాలనికాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామ పెద్దలను, చిన్నలను, అక్క చెల్లెల్లను
మిత్రులను శ్రేయోభిలాషులను తన గెలుపునకు సహకరించి గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నారు.ఈ నేను 17న జరిగే ఓటింగ్ ద్వారా తమ అమూల్యమైన ఓటును నాపై నమ్మకంతోవేసి ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.

# ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యత

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రామసముద్రం డిసెంబర్ 4 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రాజంపేట మండలస్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, పాలనాపరమైన సంస్కరణలను సక్రమంగా అమలు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట మండలం,బోయనపల్లె నందు పర్యటిస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ తో కలిసి నూతన డిఎల్డిఓ కార్యాలయాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధికి ప్రతిష్టమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ముఖ్య అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ గ్రామాల్లో ఉపసర్పంచ్ పదవికి ఎన్నిక

**వెల్దండ ,డిసెంబర్ 4 మన సాక్షి:**



వెల్దండ మండలం లో ఏకగ్రీవంగా ఎన్నికైన నాలుగు గ్రామపంచాయతీల్లో బండోనిపల్లి, కేస్లీ తండాలో ఉపసర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్ వార్డు సభ్యులకు ఒక్కరే నామ పత్రాలు దాఖలు చేయడం వల్ల వారంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బండోని పల్లి కేసుల తండా పంచాయతీ కార్యాలయాల్లో ఆరువ ప్రవీణ అంజమ్మ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించగా బండోనిపల్లిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి అల్వాల్ యాదవ్, కేస్లీ తండాలో స్వతంత్ర అభ్యర్థి రమావత్ ఉమా ఎన్నికయ్యారు. సర్పంచ్ తో పాటు మిగతా వార్డు సభ్యులకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి, శ్రీను నాయక్ పంచాయతీ కార్యదర్శులు మురారి చారి ,విష్ణువర్ధన్ నంది కిషోర్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**రామసముద్రం డిసెంబర్ 4 మనసాక్షి**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో ని దిగువపేట లోని ప్రభుత్వ తూర్పుపాఠశాలలో హెచ్ ఎం హేమలత ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సంద ర్భంగా స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎం ఈ ఓ హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో దివ్యాంగులను కూడ బాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. దివ్యాంగ పిల్లల శ్రేయస్సును, వారి అభివృద్ధిని కోరుకుంటూ వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించడం లక్షంగా ఉండాలన్నారు. దివ్యాంగులకు ఏ పి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి సహకరిస్తోందని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాజిక అభివృద్ధిలో వీరిని కలుపుకుని పురోగతిని సాధించాలన్నారు. కాబట్టి ఇలాంటి విద్యార్తులను అందరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల చేతులు మీదుగా భారీ కేక్ కట్టు చేసి పచ్చి పెట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎం ఈ ఓ హేమలత, హెచ్ ఎం హేమలత, భాస్కర్ నారాయణ స్వామి,జాన్ బాబు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం పట్టివేత

**తుంగతుర్తి మన సాక్షి డిసెంబర్ 4.**



తుంగతుర్తి గ్రామపంచాయతీ ఎన్నికల మండల పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ డ్యూటీ లో భాగంగా పర్యవేక్షణలో రావులపల్లి %%% రోడ్డు తండ వద్ద బెల్ట్ షాప్ ను చెక్ చేయుచుండగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా మద్యం అమ్ముచుండగా గుగులోతు గోపాల్ వద్ద 9.75 లీటర్ల బీర్లు, 1.08 లీటర్ల లిక్కర్ సీజ్ చేసి స్వాధీనం చేసుకోనైనది. మరియు వెలుగుపల్లి 365 బైపాస్ రోడ్డు లో ఎన్నికల వాహనాన్ని గుర్తించి బైక్ పై వెళ్లుచున్నా ముగ్గురు వ్యక్తులు రోడ్డు పక్కన 5.85 లీటర్ల బీర్లు, 2.73 లీటర్లు సుమారు 8090/-రూపాయల విలువ గల లిక్కరును స్వాదీనం చేసుకొని అబ్కారీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తుంగతుర్తి గారికి స్వాదీనం చేసి కేసు బుక్ చేయటం జరిగినది. మరియు మండల పరిధిలో .ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంగించినచో కఠిన చర్యలు తీసుకోబడునని తెలియ చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గురుస్వామి, కానిస్టేబుల్ మహేష్, సాయివర్మ, వీడియో గ్రాఫర్ మధు, మహేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్.



నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పంపిణీని కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూర్ మండలాలలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ల ఎన్నిక కోసం, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా రెండు, మూడో విడత ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్స్ లను ఆమె పరిశీలించి, ఇంకా ఏమైనా అవసరమైతే తెప్పించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు, గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలుపై ప్రజలకు అవగాహన



రామసముద్రం డిసెంబర్ 4 మనసాక్షి

అన్నమయ్య జిల్లా రామసముద్రంమండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో క్రైమ్, సైబర్ నేరాలపై ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏ ఎస్సై హిమాచలపతి అధ్యక్షతన గురువారం క్రైమ్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏ ఎస్సై మాట్లాడుతూ క్రైమ్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గురువారం గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో నేరుగా ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏదోవిధంగా మోసాలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారన్నారు. వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచిత వ్యక్తులు కాల్ చేసి మీకు ఓ టి పి వస్తుందని మీరు చెప్పాలని అని అడుగుతారని మీరు ఓ టి పి నంబర్ చెప్పకండి అని ప్రజలకు తెలియజేసారు. వర్షాలు పడే కాలం కాబట్టి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు దగ్గరకు వెళ్ళనీకుండా మీరు చూడాలన్నారు. మీ గ్రామంలో ఎవ్వరైనా అపరిచితులు సంచారం చేయడం, దోపిడీకి చేయడానికి ఆస్కారం ఉంటుందని అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు ఎవ్వరిపైన సందేహం కలిగితే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఎస్సై హిమాచలపతి,

కానిస్టేబుల్ బాలాజీ గ్రామస్థులు కైకాల కుమార్ స్వామి, సందూరి సర్దార్ బాషా,బాబుసాబ్(తారక్) వెంకటలక్ష్మమ్మ, చంద్రశేఖర్ రాజు,నారాయణ గౌడ్,సి. నారాయణ,ఆకుతోట నారాయణ, తిరుపతి నాయుడు,అనిల్ గౌడ్, దివ్యశ్రీ,చిన్ని, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలి.

నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-




జిల్లాలో మత్తు పదార్థాలను సంపూర్ణంగా నిషేధించి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించుకుందామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమం భాగంగా ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి కోసం మత్తు వ్యసన నిర్మూలన అత్యంత కీలకమని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బోర్వెల్ పనులు ప్రారంభం

మేడ్చల్ మల్కాజిగిరి , డిసెంబర్ 4 మన సాక్షి



దాదాపు 10 లక్షల రూపాయలతో గ్రీనరీ, బోరెవెల్ పనులు చెప్పట్టిన కార్పొరేటర్ శ్రవణ్. దాదాపు పది లక్షల రూపాయలతో ఓల్డ్ మల్కాజిగిరి, బొద్రాయి వద్ద నూతనంగా చేపట్టినటువంటి గ్రీనరీ డెవలప్మెంట్, బోర్వెల్ పనులను అధికారులతో కలిసి ప్రారంభించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం యొక్క అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చామని, డివిజన్ పరిధిలో అనేక ప్రభుత్వ భూములను కాపాడి పార్కులుగా మలిచామని, ఓల్డ్ మల్కాజ్గిరి, హనుమాన్ వ్యాయామశాల, నరసింహ రెడ్డి నగర్, ఆర్.కె నగర్, ఏల్.బి నగర్, విష్ణుపురి, భ్రమరాంబికానగర్, భగత్ సింగ్ నగర్ లలో ప్రభుత్వ భూములను కాపాడి పార్కులు, పిల్లల ఆటస్థలాలు, బస్తి దావాఖానా లుగా మార్చామని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలేదన్నారు.ఈ కార్యక్రమం లో బస్తి వాసులు రామకృష్ణ, జైకృష్ణ, మహమ్మద్, శంకర్, లింగమూర్తి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు

జగిత్యాల,డిసెంబర్ 4,(మన సాక్షి)



పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో శ్రీ గురు దత్తాత్రేయ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గురు దత్తాత్రేయ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి భక్తులు మహిళలు మంగళ హారతులను స్వామివారికి సమర్పించారు ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 4 మన సాక్షి



శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్ అల్వాల్ శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. గత పది రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఉదయం ప్రత్యేక పూజలతో మొదలై మహా పూర్ణాహుతి, శతఘటభిషేకం, చక్రస్నానం, అనంతరం ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చిన శ్రీవారు. ఈ సందర్భంగా మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజల లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చార్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, అర్చకులు విజయ సారథి, రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామ్ చందర్, నిమ్మ సునీత, శారద, రవి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, రాజు, భక్తులు శివరామకృష్ణ పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు.

## దత్త జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 4 మన సాక్షి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ విజయ వినాయక దేవస్థానంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు.దత్తాత్రేయ జయంతి సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకన్న, ఆలయ పండితులు వేణుగోపాల్ శర్మ, కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు చైర్మెన్ సిరిగిరి రాజు, పివి సత్యనారాయణ, బలరాం, వీరభద్రరావు, జన్నయ్య, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, గుండా నిరంజన్, జి ఎన్ వి సతీష్ కుమార్,పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, ఆశా, ప్రభ, ఇందిరా, ప్రియదర్శిని, బాలరాజు యాదవ్, ఆగమయ్య, సురేష్, సింగ్ ఇస్తారి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం



ఖమ్మం, డిసెంబర్, 04 మన సాక్షి:-

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కొణిజెటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక, రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల, విద్య, వైద్య శాఖ మంత్రిగా సేవలు అందించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అలాగే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, పాల్గొన్నారు.

## ఊర్కొండపేట సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీ

ఊర్కొండ, డిసెంబర్ 04,మన సాక్షి



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామ పంచాయితీలో సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ముగియడంతో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు బరిలో ముగ్గురు ఉన్నారు.ఎండి రషీద్. మట్ట నికిత గౌడ్. ఎండి సాలేహ బేగం. పలువురు అభ్యర్థులు వార్డ్ స్థానాలలో పోటీపడుతున్నారు. దీంతో సర్పంచ్ బరిలో త్రిముక పోటీ జరిగే అవకాశం ఏర్పడింది. కాక ఊర్కొండ పేట పీఠం పై కూర్చునేది ఎవరు 11వ తేదీ వరకు వేచి చూడవలసింది.

## ప్రజా భద్రతకు హోమ్ గార్డుల సేవలు అమూల్యం




జగిత్యాల,డిసెంబర్4,(మన సాక్షి)

ప్రజాభద్రత, విపత్తు ప్రతిస్పందన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి విభాగాల్లో హోమ్ గార్డులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవనిఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకలు నిర్వహించిన సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అని జిల్లా హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు.

ఈ యొక్క కార్యక్రమం లో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,సైదులు, వేణు, మరియు రిజర్వ్ ఎస్. ఐ లు, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

శేరిలింగంపల్లి 04 డిసెంబర్ మన సాక్షి




ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి సర్కిల్ 20 డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి కొండాపూర్ మసీదు బండ ప్రభుత్వ కమిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే కానీ ఆత్మ స్థైర్యానికి కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ఎదగాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగులతో సమావేశమై వారి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని మల్లేశ్వరి సి ఓ.శ్రీకాంత్ జిహెచ్ఎంసి అధికారులు దివ్యాంగుల పట్టణ సమైక్య అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. దివ్యాంగులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో బిఆర్ఎస్ కి మద్దతు తెలిపిన సిపిఎం, తెలుగుదేశం

దమ్మపేట, డిసెంబర్ 04, మన సాక్షి



స్థానిక సంస్థల ఎన్నికల్లో దమ్మపేట గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన దారా రోహిణి యుగంధర్ లకు దమ్మపేట సిపిఎం మండల కమిటీ అధ్యక్షుడు మొరంపూడి శ్రీనివాసరావు, దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వాలీపాషాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. దమ్మపేట గ్రామపంచాయతీని బిఆర్ఎస్ కైవసం చేసుకునేందుకు అనేక రకాల రాజకీయ వ్యూహాలు పన్నుతున్న తరుణంలో సిపిఎం, తెలుగుదేశం పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలపడంతో బిఆర్ఎస్ పార్టీకి బలం చేకూరింది. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట గ్రామపంచాయతీ బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి దమ్మపేట గ్రామపంచాయతీలో కనపడుతుంది ప్రజలు అభివృద్ధికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని కష్టపడితే విజయం మనదే అని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తెలియజేశారు

# సాయి సన్నిధిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూజలు

**చింతపల్లి. డిసెంబర్ 4 మనసాక్షి..**

దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని సినిమాటోగ్రఫీ, రాష్ట్ర రోడ్ల భవనాల రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం దేవరకొండకు వెళ్తూ చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా మందిరాన్ని సందర్శించి దత్త జయంతి సందర్భంగా సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ వారిని సాదరంగా గుడిలోకి ఆహ్వానించి వేద పండితులచే వేద మంత్రోచ్ఛరణలతో వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు మంచి కంటే ధనంజయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు.అనంతరం భక్తులను ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోనే దేవరకొండ నియోజకవర్గం లో చింతపల్లి సాయిబాబా ను దర్శించుకుంటే షిరిడి సాయిబాబాను దర్శించుకున్న తృప్తి మనశ్శాంతి కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో మరో షిరిడి దేవాలయంగా అభివృద్ధి చెందినట్లు వారు పేర్కొన్నారు. ఎంతో చక్కటి ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఈ బావ మందిరంలో కనిపిస్తుందన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి మంత్రిగా తన వంతు సహాయ సహకారాలు కూడా ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.



అదేవిధంగా గోశాలను సందర్శించి ఆవులకు గడ్డి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు తడకమళ్ళ శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల యాదగిరి, కాసారం శ్వేత శ్రీనివాస్ గోవిందు గిరి, చెట్లపల్లి ప్రసాద్, గోవింద్ రవి చాట్ల కిషన్, వందనపు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వేద పండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేదిక్ మాథ్స్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లాలో జరుగుతున్న "చదువుల పండుగ" కార్యక్రమం కింద, విద్యార్థుల గణాంక సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న వేద గణితం / సూపర్ మాథ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ – వర్క్‌బుక్స్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ'వేదిక్ మాథ్స్ కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా, ఫలితాల దిశగా అమలు చేయాలనీ పేర్కొన్నారు. ఇందుకు పాఠశాలల ఉపాధ్యాయులు కూడా చురుకైన భాగస్వామ్యం చూపించి, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించాలని ఆమె సూచించారు.కాగా ఈ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలోని ఎంపిక చేసిన 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4,407 మంది విద్యార్థులకు వేగవంతమైన గణన, లాజికల్ థింకింగ్, ప్రాథమిక గణిత నైపుణ్యాల పటిష్ఠతపై 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని, వేదిక్ మాథ్స్ ఆధారంగా రూపొందించిన
ఈ పాఠ్యాంశం విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షల పట్ల కూడా అవగాహన కల్పించడం జరుగుతుందనీ అన్నారు.
జిల్లాలో ఎంపిక చేసినకోస్గి, మద్దూరు, గుండుమల్, కొత్తపల్లి మండలాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందనీ తెలిపారు.వేద గణితం ద్వారా త్వరిత గణన నైపుణ్యాల పెంపు,ప్రతి పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు,
లెక్కలపై భయాన్ని తొలగించి విశ్వాసం పెంచడం,
ప్రాథమిక గణిత మూలభూతాలను సులభ పద్ధతులతో నేర్పడం జరుగుతుందన్నారు. ఏవో విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాల అభివృద్ధి,"చదువుల పండుగ" లో భాగంగా ప్రారంభమైన ఈ వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం, నారాయణపేట విద్యార్థుల్లో లెక్కల వేగం, ఖచ్చితత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషించనుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, సరోజినీ స్మార్ట్ లర్నింగ్ ప్రతినిధులు మురహరి దోసల, నిహారిక పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

**శివంపేట డిసెంబర్ 4 మన సాక్షి**

శివంపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన సర్పంచులకు పాదవులకు అభ్యర్థులు వారి సంఖ్యలు నామినేషన్ వేశారు. సర్పంచ్ పదవులకు అభ్యర్థులు నామినేషన్ వేసిన కొంతంప కాంగ్రెస్ సర్పంచ్ పదవికి సిహెచ్ విజయ వెంకటరామిరెడ్డి నామినేషన్.
సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డిలు ఉన్నారు. ఎదులాపూర్ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి హనుమంతరావు. మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాజీ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావులు ఉన్నారు. తిమ్మాపూర్ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి రాసిపల్లి రమేష్. ఉసిరిక పల్లి ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి రాళ్లపల్లి నిర్మల కృష్ణారెడ్డి. పెద్ద గొట్టిముకుల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మోకాల నవీన్ కుమార్. పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి బి నాగరాజు యాదవ్. చంది బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్



గౌడ్. లచ్చిరెడ్డిగూడెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆలేటి ఉమాదేవి శ్రీనివాస్ రెడ్డి. టీచ దేవమ్మ గూడెం తండా సర్పంచ్ అభ్యర్థి రాజేందర్. దొంతి పంచాయతీ వాడుకు సభ్యులు ఎల్ఐసి శ్రీనివాస్ గుప్తా. నవాబుపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందికొండ అశోక్. మగ్గం పూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కనుక్కోను వరమ్మ. శభాష్ పల్లి టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రంగంపల్లి సత్యం. ఏదోలాపూర్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి బురెడ్డి దేవేందర్ రెడ్డి. సికింద్ర పూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దొంతి రెడ్డి అరుణ రెడ్డి. డి రామచంద్రారెడ్డి. డి అమరేందర్ రెడ్డిలు. నవాబుపేట టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నల్ల రవి గౌడ్. తిమ్మాపూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గుణం గారి రాజు. కాంగ్రెస్ సర్పంచ్ సికింద్రాపూర్ కాంగ్ అభ్యర్థి దొంతి రెడ్డి అరుణ రెడ్డి. దంతాన్ పల్లి బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి దుర్గం భవాని శివకుమార్. లింగోజిగూడ సర్పంచ్ అభ్యర్థి ఇండిపెండెంట్ మా లోతు లావణ్య. పిలుట్ల బిజెపి సర్పంచ్ అభ్యర్థి బొంది శ్రీనివాస్ గౌడ్. పెద్దపులి రవి. ఉన్నారు. బి క్యా తాండ సర్పంచ్ అభ్యర్థి ధనావత్ రవి. గోమారం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుంటా లక్ష్మణ్. నాయకులు చంద్ర గౌడ్. వాకిటి హనుమంత్ రెడ్డిలు ఉన్నారు.ల్లి శభాష్ పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి యాదగిరి. బిజిలిపురం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి షేక్ జహంగీర్. లింగోజిగూడ సర్పంచ్ అభ్యర్థి కమటాల వీరమని. నాయకులు రాజేష్ అం గుప్తా. బిజిలిపురం వీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుక్కల పెంటమ్మ ముత్యాలు. మద్దూర్ సర్పంచ్ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సోము కృష్ణవేణి అశోక్. బిజిలిపురం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి నజీమా బేగం. సికింద్రాపూర్ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏనుగు ఉమారాణి. పిలుట్ల టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చింత స్వామి. పంబండ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీలకు చెందిన నాయకులు వివిధ పదవులకు నామినేషన్లు వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శివంపేట పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# శబరి పాదయాత్ర స్వామికి ఘన సన్మానం.

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**



శబరి పాదయాత్ర స్వామి చంద్రయ్య గౌడ్ ను డాక్టర్ కాకర్ల భీమయ్య గురువారం ఘనంగా సన్మానం చేశారు. నారాయణపేట జిల్లా పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్,హనుమంతు గత రెండు సంవత్సరాల నుండి శబరిమల యాత్రకు పాదయాత్రగా వెళుతున్న సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాకర్ల భీమయ్య ఆయన నివాసంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పల్లెర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్ రెండు సంవత్సరాలు,హనుమంతు ఐదు సంవత్సరాలుగా శబరి యాత్రకు పాదయాత్ర వెళుతున్నారు. సికింద్రాబాద్ లోని గణేష్ ఆలయం నుండి శబరి వరకు దాదాపు 1350 కిలోమీటర్ల దూరం వీరు నడుచుకుంటూ వెళ్లడంతో వీరిని అయ్యప్ప కరుణ కటాక్ష ఉండాలని మనసారా కోరుకుంటూ అఖిల భారత దీక్ష అయ్యప్ప ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య అన్నారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రతి సంవత్సరం వీరి పాదయాత్ర ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. 26 అక్టోబర్ న ప్రారంభించిన ఈ పాదయాత్ర 29 నవంబర్ న ముగించి శబరిమల లోని అయ్యప్ప దర్శనం చేసుకుని డిసెంబర్ 1న తమ ప్రాంతానికి చేరుకున్నట్లు వారు తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి చంద్రయ్య గౌడ్ హనుమంతు గత ఐదు సంవత్సరాల నుండి ఈ పాదయాత్ర కొనసాగించడంతో వీరిని వారు అభినందించారు. ఈ పాదయాత్రలో ఆర్ ఎల్ నాయక్, రింకు,రవి,దయానంద రెడ్డి, రవికుమార్ యాదవ్, సుధాకర్,రామకృష్ణ లతోపాటు ఉన్నారు.



# నాడు కో- ఆప్షన్ సభ్యుడు... నేడు వార్డు మెంబర్‌కు నామినేషన్

**కంగ్టి, డిసెంబర్ 04, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల నాడు కో–ఆప్షన్ సభ్యునిగా పదవి నిర్వహించి, నేడు తడ్కల్ 5వ వార్డు మెంబర్‌కు ఎండి అహ్మద్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాజా మాజీ కో–ఆప్షన్ సభ్యులుగా విధులు నిర్వహించి స్థానిక ఎన్నికల సందర్భంగా వార్డు సభ్యుడిగా నామినేషన్ వేశానని చెప్పారు. తనను మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మరి బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# నగర పాలక కార్యాలయం లో రోషయ్య వర్ధంతి

**గోదావరిఖని డిసెంబర్ 4 మన సాక్షి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తమిళ నాడు , కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా సేవలందించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సంధర్భంగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు . ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ ఆంజనేయులు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీ ఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏ.వో. శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దత్త త్రేయ స్వామిడోలా రోహణం.

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 04 మనసాక్షి :-**



జిల్లా కేంద్రం లోని సుభాష్ రోడ్ లో గల శ్రీ సద్గురు అవధూత నరసింహస్వామి మఠంలో దత్తజయంతి సందర్భంగా గురువారం దత్తజయంతి వేడుకలు మఠం కమిటి సభ్యులు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి సుప్రభాతసేవా, పాదపుజ, మహా అభిషేకం అలంకరణ చేశారు. మహిళలు జోల పాట లతో స్వామివారి డోలరోహణం వైభవంగా నిర్వహించారు.నైవేద్యం, మహా మంగళహారతి, సర్వదర్శనం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మఠం కమిటి సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో జైలు శిక్ష

**ఖమ్మం, డిసెంబర్, 04.మన సాక్షి:-**



రెండు కేసుల్లో గంజాయి నిందితులకు 20 , 10 సంవత్సరాల, పాటు జైలు శిక్షలతోపాటు రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పున గురువారం వెలువరించారు.గంజాయి నిందితుడికి 20 సంవత్సరాల శిక్ష .ఖమ్మం పట్టణం వరంగల్ క్రాస్ రోడ్డులో రాజస్థాన్‌కు చెందిన నిందితుడు 22.150 కేజీల గంజాయిని 2024 జనవరి 9న తరలిస్తున్న క్రమంలో డీటీఫ్ సీఐ విజేందర్ టీమ్ పట్టుకున్నారు. ఖమ్మం పట్టణ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై సందీప్‌రావు కేసు నమోదు,చేశారు. ఈ కేసులో ఎక్సైజ్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, చంద్రమెహన్,సరితలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి చార్జీషట్ వేశారు.ఈ కేసులో ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి,నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. నిందితుడు రాజస్థాన్‌కు చెందిన బాగ్ చంద్ బైర్వా (31) అనే వ్యక్తికి ఈ శిక్ష విధించారు.మరో కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష.ఖమ్మం పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో బైక్‌పై7 కేజీల,గంజాయిని సూర్యపేట్‌కు తరలిస్తున్న నలుగురిని 2022,ఏప్రిల్ 10న వేణుగోపాల్, సీఐ రాజు పట్టుకున్నారు. ఈ కేసులో కానుకుర్తి సాయి నవీన్, నేరేళ్ల శ్రీరాములు అనే ఇద్దరికి గురువారం,ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి పది సంవత్సరాల జైలు శిక్ష రూ. లక్ష జరిమానా విధించారు.ఈ కేసులో మారుశ్వర్‌రావు, బట్టు హరీష్‌లు నేటికి పరారీలో ఉన్నారు.
రెండు కేసుల్లో 20,10 సంవత్సరాల పాటు శిక్షలు పడడం పట్ల ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కేసు సంబంధించిన సిబ్బందిని అభినందించారు.

# ఎన్నికల్లో ఘర్షణలకు తావు లేకుండా పర్యవేక్షించాలి




**ఖమ్మం, డిసెంబర్, 04మన సాక్షి:-**

పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా , ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా తిరుపతయ్య



**ఆమనగల్లు డిసెంబర్ 04 మనసాక్షి:**

గ్రామ ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేసి ప్రజల మధ్య ఉండి ఇప్పుడు అధికారంతో మరోసారి ప్రజల ఆశీస్సులకై ఆరాట పడుతున్నాడు యువ నాయకుడు సేవకుడు ఉప్పనమోని తిరుపతయ్యా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి గ్రామ ప్రజలు ఆదరించాలని కోరుతున్నారు.ఈ సందర్బంగా ఉప్పనమోని తిరుపతయ్యా మాట్లాడుతూ గతంలో ఎన్నికల వేల ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థికి నా వంతు సహాయంగా కష్టపడి వారిని అన్ని విధాలుగా నేను సహకరించానని తెలుపుతూ గతంలో యువజన కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీగా పనిచేశాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలుపుతూ ఎన్నికల్లో ప్రజలంతా ఓటు వేసి గెలిపించ గలరని కోరుతున్నారు.గతంలో ఎన్నో సేవలు చేశానని ఈసారి నాపై అభిమానంతో ఆదరించి ఓటు వేస్తే తాండ అభివృద్ధి కోసం మరిన్ని సేవలు చేసి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ప్రజలు నమ్మకంతో ఓటు వేస్తారని ఆశిస్తూన్నామన్నారు.

## దత్తాత్రేయ జయంతి



**మిర్యాలగూడ, డిసెంబర్ 04, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుదత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ వ్రతాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.సాయిబాబా... దత్తాత్రేయ స్వాములకు తెల్లవారుజామున పంచామృతాలతో అభిషేకాలతో ప్రత్యేక పూజలు జరిపించారు, దాములూరి పూర్ణయ్య శర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో దత్తాత్రేయ వ్రతాన్ని భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గౌరు దయాకర్ నీలా పాపారావు గౌరవ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ గంధం సైదులు, లక్ష్మీనారాయణ, సాంబశివరావు, శ్రీనివాస్, కీర్తి అశోక్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిక



**మిర్యాలగూడ, డిసెంబర్ 4, మన సాక్షి:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ పార్టీ పిరాయింపులు కొనసాగుతున్నాయి. మాడ్గులపల్లి మండలంలోని పాములపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసిమాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎం ఎల్ ఏ నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన కాయ్యక్రమంలోఆయన మాట్లాడుతూ ఈ నెల 14 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో బారాస బలపరచిన అభ్యర్ధి చింతకాయల సైదులు గెలుపుకై 100 మంది కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఈ రోజు పార్టిలో రావటం నిజంగా శుభపరిణామం, 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీ ఆర్ అధ్వర్యంలో గ్రామాలు సంపూర్ణ అభివృద్ది సాధించాయని అన్నారు. అదే విధముగా కే సీ ఆర్ హయాంలో ప్రభుత్వ ఫలాలు అందిపుచ్చుకున్న వారే బారాస బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధిని గెలిపిస్తారని చెప్పారు. కార్యక్రమములో మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, మాజీ పీ ఎ సీ ఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ సర్పంచ్ లు యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, జానయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధి చింతకాయల సైదులు, వేముల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం, వెండి ధరల్లో దూకుడు

న్యూఢిల్లీ: దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు. వచ్చే ఏడాది కూడా గోల్డ్ రేట్స్‌లో జోరు కొనసాగుతుందని గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ తాజా నివేదికలో తేలింది. కేంద్ర బ్యాంకులు భారీగా పసిడి కొనుగోళ్లకు దిగడం, నెమ్మదిస్తున్న అమెరికా ఆర్థిక వృద్ధి, బలహీనపడుతున్న డాలర్ వంటివి పుత్తడికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇక అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా కొత్త వ్యక్తిని ఎంపిక చేస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో వడ్డీ రేట్ కోతపై ఆశలు మరింత పెరిగాయి.

# రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ

హైదరాబాద్: రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా



నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.

# సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

న్యూఢిల్లీ: భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత



సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.



# గుర్తింపు కోసం నేను పనిచేయను..

**ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.**

**నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత**

**ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు**

**చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గొంతు లేని వారికి మనం గొంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి.**

చిత్తూరు:గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు.

# భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

**వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్**

రాయపూర్:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్-దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం,
సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మి తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్సం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

## చలాన్లపై రాయితీ వార్తల ప్రచారం




హైదరాబాద్: ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు.ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.